విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 05, మే 2024

## నారా లోకేష్‌ను కలిసిన టీడీపీ నాయకుడు నాగేశ్వరరెడ్డి.

**విశాలాంధ్ర-రుద్రవరం:** తెలుగుదేశం పార్టీజాతీయ అధ్యక్షులు నారా లోకేష్‌ను తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగేశ్వర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నంద్యాలలో జరిగిన ప్రజాగళం కార్యక్రమంలో పాల్గొన్న నారా లోకేష్‌ను కలిసి రుద్రవరం మండలం కోటకొండ కొత్తూరు నుంచి తెలుగు దేశం పార్టీ విజయం కోసం తమవంతుగా కృషి చేస్తున్నామని నారా లోకేష్‌కు వివరించినట్లు తెలిపారు. అందుకు ఆయన తనను అభినందిస్తూ రాబోయే ఎన్నికల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి భూమా అఖిల ప్రియ నుఅత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. తప్పకుండా భూమా అఖిలప్రియ గెలుపునకు అహర్నిశలు కృషి చేస్తామని చెప్పడం జరిగిందని నాగేశ్వర రెడ్డి తెలిపారు.

## పాత్రికేయుల సమస్యలను పరిష్కరించాలి ఏపీయూడబ్ల్యూజే

**విశాలాంధ్ర-నంద్యాల:** పాత్రికేయుల సమస్యలు పరిష్కరించాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ నాయకులు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యామ్ సుందర్ లాల్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చలంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయాలని, పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలిచ్చి జర్నలిస్ట్ కాలనీలు ఏర్పాటు చేయాలని, సీనియర్ పాత్రికేయులకు అర్హతను బట్టి గౌరవ వేతనం ఇవ్వాలని, పాత్రికేయులపై దాడులు జరగకుండా రక్షణ చట్టాన్ని తీసుకు రావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాత్రికేయులకు ప్రమాద భీమా మొత్తాన్ని పెంచాలని, ఉచిత వైద్య సదుపాయం కల్పించి, భీమా ప్రీమియాన్ని చెల్లించాలని కోరారు. నారా లోకేష్ మాట్లాడుతూ జర్నలిస్టులకు కావలసిన సదుపాయాల కోసం తమ మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందని, ప్రభుత్వం వచ్చిన వెంటనే తప్పక వీటి అమలుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## సంక్షేమం కొనసాగాలంటే జగనన్నే రావాలి

**విశాలాంధ్ర-నందికొట్కూరు:** రాష్ట్రంలో సంక్షేమం కొనసాగాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా జగనన్ననే రావాలని నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారంమున్సిపాలిటీ పరిధిలోని 10, 26వ వార్డు నందు మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ అభ్యర్థి డా''దార సుధీర్ తరుపున ఆయన సతీమణి డా.పులి శ్రీలత రెడ్డి, మేన కోడలు వందన రెడ్డి గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించి మీ అమూల్యమైన ఓటు ను ఫ్యాన్ గుర్తుపై వేసి దారా సుదీర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మన్సూర్, ఉపాధ్యక్షులు చింతా విజ్జి, ఉపేంద్ర రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బార్, వార్డు వైసిపి నాయకులు వి.ఆర్ శ్రీను, చింతా శ్రీను, మందడి రవింద్రా రెడ్డి, కౌన్సిలర్ మందడి వాణి, అల్వాల రామ్మూర్తి, జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ లు ఉస్మాన్ బేగ్, సులోచనమ్మ, కౌన్సిలర్ లు పి.చాంద్ భాష తదితరులు పాల్గొన్నారు.

## 7న మండల సర్వసభ్య సమావేశం

**విశాలాంధ్ర-రుద్రవరం:** ఈనెల 7న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమాలని అనుసరించి ఎంపీపీ బాలస్వామి అధ్యక్షతన 7వ తేదీ ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఈసమావేశానికి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖలకు చెందిన అధికారులు వారి ప్రగతి నివేదికలతో సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

### వైసీపీ అభ్యర్థులను ఆదరించండి

**విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్:** పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా 65, 66, 67వ బూత్ ఇంచార్జి వరాల మాలిక్ వైఎస్ఆర్ సీపీ తరఫున ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి, ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డికి రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేపించాలన్నారు. ప్రతి గడపన ప్రతి ఒక్క అక్కా చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో 67 బూత్ ఇంచార్జ్ లాలు జెండా రచ్చా యూత్''కన్వీనర్ల, వార్డ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### ప్రగాఢ సంతాపాన్ని తెలిపిన శిల్పా

పట్టణంలో 9 వార్డ్ కౌన్సిలర్ సుల్తాన్ తండ్రి మాజీ వార్డ్ కౌన్సిలర్ నజీర్ అహమ్మద్ శనివారం ఉదయం మృతి చెందారన్న విషయాన్ని తెలుసుకొని వారి భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం నాయకులు శిల్పా భువనేశ్వర్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించి, ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. వీరి వెంట వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తొడలు కొట్టి రెచ్చగొట్టే సంస్కృతి మాది కాదు గంగుల

**విశాలాంధ్ర-చాగలమర్రి :** ప్రజలను తొడలు కొట్టి రెచ్చకొట్టే సంస్కృతి మాది కాదని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు.శనివారం మండలంలోని కేపీ తాండా, మూదురాళ్లపల్లె, కదిరిపురం, చింతలచెరువు, కొలుములపేట, పెద్దవంగలి, చిన్నవంగలి, శెట్టివీడు, గొడెగనూరు, కొత్తపల్లి,వనిపెంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారాలలో భాగంగా రోడ్డు షోలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి గ్రామాలలో ప్రజలను రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తోందన్నారు.టిడిపి మాయమాటలు నమ్మొద్దన్నారు. సంక్షేమాలు అందాలన్న,గ్రామాలు అభివృద్ధి చెందాలంటే వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు.కార్యక్రమంలో గంగుల విజయసింహారెడ్డి, భూమా కిషోర్ రెడ్డి, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, ఎంపిటీసిలు పత్తి నారాయణ, లక్ష్మిరెడ్డి,సర్పంచులు శ్రీలక్ష్మిభాయి, లక్ష్మిదేవి, షరీఫ్, మౌళిబాష, సంజీవ రాయుడు, నాయకులు రామ్లానాయక్,సుదర్శన్ రెడ్డి,ఎద్దుల లక్ష్మిరెడ్డి,హనుమంత రెడ్డి,గణపతి రెడ్డి,పులి చిన్న ఓబులరెడ్డి, రామనాథ్ రెడ్డి, ప్రభుకాంత్, జబ్బార్, పుల్లయ్య, గౌస్‌పీరా, రామగురివిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, రాధిక, శ్రీధర్, సుబ్బయ్య, వీరయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురంలో వెల్లువెత్తిన ప్రజాభిమానం

**విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ :** శ్రీశైలం అసెంబ్లీ టీడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి కి అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజానీకం. సిద్ధాపురం ఎత్తిపోతల పథకం నుంచి వెంకటాపురం తదితర గ్రామాలకు ప్రత్యేక తూము ఏర్పాటు చేసి సాగునీరు అందిస్తాం. గ్రామంలో మైనార్టీలకు షాదీఖాన, ఎస్సి లకు కమ్యూనిటీ హాల్, చర్చికి కాంపౌండ్ వాల్, చెన్న కేశవ స్వామి అరుగు అభివృద్ధి, ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తా. అన్న బుడ్డా రాజశేఖర రెడ్డి ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహేష్ కుటుంబ సభ్యుల పరామర్శ

**విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్:** పట్టణంలో ఇటీవల సచివాలయ కన్వీనర్, పత్రికా విలేఖరి మహేష్ చనిపోయిన విషయం వార్డు నాయకులు ద్వారా తెలుసుకొని తక్షణమే వారి సగృహానికి వెళ్లి మహేష్ కుటుంబ సభ్యులను, మహేష్ తల్లి సుబ్బమ్మను శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సయ్యద్ మీర్, బి భాష, జాకీర్, వార్డు నాయకులు, సచివాలయం కన్వీనర్స్ పాల్గొన్నారు.

## గాజులపల్లి చెక్ పోస్ట్ వద్ద భారీగా మద్యం పట్టివేత.. ఇద్దరు అరెస్టు

**విశాలాంధ్ర-మహానంది :** నంద్యాల జిల్లా గాజులపల్లి చెక్‌పోస్ట్ వద్ద సుమారు రూ. 54లక్షల అక్రమంగా మద్యంతో పాటు ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నంద్యాల స్పెషల్ బ్రాంచ్ వారి సమాచారంతో డిఎస్పి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల రూరల్ సిఐ శివ కుమార్‌రెడ్డి, మహానంది ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్, బండి ఆత్మకూర్ ఎస్ఐ మల్లికార్జున, సిబ్బంది, చెక్ పోస్ట్ సిబ్బంది కలిసి మహానంది మండలం, నంద్యాల-గిద్దలూర్ రోడ్‌లోని అంజనేయ కొట్టాల గ్రామం వద్ద గాజులపల్లి చెక్ పోస్ట్ వద్ద మహారాష్ట్రకు చెందిన జితేంద్ర రాజ్ కుమార్ గిద్వానీ, మధ్యప్రదేశ్ కు చెందిన రాజేష్ మీనాలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఎన్డిపిఎల్ మద్యాన్ని గోవా నుండి విజయవాడకు ఆర్ జె 09 జెడి 7840 అను లారీ ట్రక్ లో రవాణా చేయుచుండగా వారిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 888- బాక్సులు, రాయల్ బ్లూ మాల్ట్ విస్కీ, గోవా విస్కీ 900 బాక్స్ లు, ఒక్కొక్క బాక్స్ లో 48 క్వార్టర్ బాటళ్ళు పరిమాణము గలవి, అన్ని బాక్స్ లు కలిపి 43,200 బాటిల్ లు కలవని, మొత్తము విలువ సుమారు 54,43,200ఉంటుందన్నారు. ఈ సరుకును తెల్లని సంచులతో కూడిన పశువుల దానాతో కప్పబడి వున్నవని, పంచాయతీ దారుల సమక్షంలో సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు మార్పును కోరుకుంటున్నారు

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డా.తులసిరెడ్డి

**విశాలాంధ్ర-ఆళ్లగడ్డ :** రాష్ట్ర ప్రజలు మార్పును కోరుకుంటున్నారని మాజీ రాజ్యసభ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ తులసి రెడ్డి అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో 10 ఏళ్ల మోడీ పాలన చూశారని, రాష్ట్రంలో గతంలో ఐదేళ్ల చంద్రబాబు పాలన చూశారని..ప్రస్తుతం ఐదేళ్లుగా జగన్ పాలన చూశారన్నారు .వీరి పాలన చూసిన తర్వాత ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. ఆళ్లగడ్డ అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ భాష అదేవిధంగా నంద్యాల పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీ నరసింహ గెలవడం తథ్యమన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో పది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్కు తీరని ద్రోహం జరిగిందని, రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదా రాలేదన్నారు. రాయలసీమకు, ఉత్తరాంధ్రకు స్పెషల్ డెవలప్మెంట్ ప్యాకేజీ రాలేదని, కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ రాలేదని, పోలవరం ప్రశ్నార్థకమైందన్నారు .విశాఖ ఉక్కు కర్మ గారాన్ని అమ్మాలని బిజెపి ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. మైనార్టీలు అభద్రతాభావంతో ఉన్నారన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ప్రజలు బలీయంగా కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్నారు .ప్రజల ధన మాన ప్రాణాలకు రక్షణ లేదు .ధరల మోత, చార్జీల వాత, పన్నుల మోత అనే విధంగా రాష్ట్రం తయారు అయిపోయింది .కాబట్టి రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వాన్ని మార్చాలని ప్రజలు నిర్ణయానికి వచ్చారన్నారు. కానీ అదే సమయంలో టీడీపీ , జనసేనలు బిజెపి చేతిలో కీలుబొమ్మలు అయ్యారన్నారు. టిడిపికి ఓటు వేసినా, జగన్కు వేసినా, పవన్ కి ఓటేసిన అది బిజెపికి వేసినట్లే అనే అభిప్రాయం ప్రజల్లో వచ్చిందన్నారు . కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. అనంతరం ఆళ్లగడ్డ మండలంలోని ఆర్ కృష్ణాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించారు.

## నాపరాల పరిశ్రమను కోలుకోలేని దెబ్బతీశారు- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ

**విశాలాంధ్ర-కొలిమిగుండ్ల :** నాపరాల పరిశ్రమపై వైసిపి ప్రభుత్వం భారీగా పన్నులు పెంచి విధించడంతో కోలుకోలేని దెబ్బతీశారని బనగానపల్లె నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బందార్లపల్లి,తుమ్మలపెంట, గోరుమానుపల్లి,పెట్నికోట గ్రామాలలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. ఆయా గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయనకు భారీగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో నాపరాల పరిశ్రమ పైన ఉన్న పన్నులను తగ్గించి గని కార్మికులను,యజమానులను ఆదుకున్నామన్నారు. నియోజవర్గంలోని వేలాది కుటుంబాలు నాపరాల పరిశ్రమ పైన ఆధారపడి జీవనం సాగిస్తున్నాయన్నారు. అలాంటి పరిశ్రమను ఆదుకోవాల్సిన ప్రభుత్వం రాయల్టీ పెంపు, డేడ్ రెంట్ పెంపు, డీఎంఎఫ్ పెంపుతో పాటు పర్యావరణ అనుమతులంటూ అనేక ఇబ్బందులు కలిగిస్తూ పరిశ్రమను దెబ్బతీశారన్నారు. గత ఎన్నికల ప్రచారంలో జిల్లా సరిహద్దులోని రాయల్టీ చెక్పోస్ట్ ను తొలగిస్తామని ప్రచారం చేసుకొని ఇక్కడి ప్రజల ఓట్లను దండుకున్న తర్వాత ఆ విషయాన్ని ఎమ్మెల్యే కాటసాని మరిచిపోయారన్నారు. వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు.టిడిపి అధికారంలోకి రాగానే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడతాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 సంవత్సరాల దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాతను ఆదుకునేలా సంవత్సరానికి 20 వేల రూపాయలు, చదువుకునే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15 వేల రూపాయలు, నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు తదితర వాటిని అందిస్తామని తెలిపారు. ప్రచార సభలలో టిడిపి మండల అధ్యక్షులు మూలే రామేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఐ వి పకీర రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి,వి ఆర్ లక్ష్మీరెడ్డి, పులి ప్రకాశ్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు హుస్సేన్ రెడ్డి, నంద్యాల ప్రసాద్, కోటపాడు శివరాం రెడ్డి, కళ్యాణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి బలిజ సంఘీయులు

**విశాలాంధ్ర - నంద్యాల :**నంద్యాల పట్టణం 8వ వార్డుకు చెందిన బలిజ సంఘీయులు వైకాపాలో చేరారు.వైఎస్సార్సీపీ నాయకులు శాంతిరాం సంస్థల అధినేత మిద్దె శివరాం, ప్రధాన కార్యదర్శి జగన్ ప్రసాద్, కౌన్సిలర్ తౌహిద్, వైఎస్సార్సీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య, కైలాస్ నాథ్, నంద్యాల ఒకటవ పట్టణ అధ్యక్షుడు పడకండ్ల సుబ్రమణ్యం, పరమేశ్వర రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉప్పరి పేటకు చెందిన బలిజ సంఘీయులు మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్సీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం పాటించారని, అలాగే నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి బలిజసంఘీయులకు తగిన స్థానాన్ని కల్పించి సామాజిక న్యాయం పాటించారని, బలిజ సంఘీయులైన మార్కెట్ యార్డు చైర్మన్ గా, వైస్ చైర్మన్, ఏపీపీఎస్సీ మెంబర్, కౌన్సిలర్లుగా, కో ఆప్షన్ సభ్యులుగా, ఇచ్చిన ఘనత వైఎస్సార్సీపీకే దక్కుతుందన్నారు.చంద్రబాబు మాయమాటలతో బలిజలను మోసం చేస్తున్నారని, వైసీపీ ప్రభుత్వంలోనే బలిజలకు న్యాయం జరిగిందని, భవిషత్తులో మరింత స్థానం, గుర్తింపు కల్పిస్తామని తెలిపారు. పార్టీలో మహేష్ కుమార్, దాసరి మల్లి కార్జున, దాసరి బ్రమరాంబ,రాంప్రసాద్, దాసరి అనురాధ, దాసరి రామకృష్ణ, ఇంద్రాదేవి, సోమశేఖర్, పుష్పావతి, మురళిధర్, పద్మావతి, టైలర్ శ్రీను, దండు సుబ్రమణ్యం, రాజశేఖర్, సుధాకర్, మహేష్ తదితరులు చేరారు.

## మచ్చ లేని కుటుంబం మాది-కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డి

**విశాలాంధ్ర-డోన్ :** కోట్ల కుటుంబం అంటేనే మచ్చలేని కుటుంబమని... అలాంటి కుటుంబంపై నిందల మోపవడం సరికాదని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఓబులాపురం, చనుగొండ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ కోట్ల కుటుంబానికి ఇసుక, సరాయి లో భాగముఉందని మంత్రి బుగ్గన మాట్లాడడం సరికాదన్నారు.అలా భాగం ఉందని నిరూపిస్తావా అని ప్రశ్నించారు. 70 ఏళ్లుగా మేము డోన్ లో రాజకీయం చేస్తున్నన్నారు. గతంలోనే సమితి ప్రెసిడెంట్ గా మా చిన్నాన్న సర్వోత్తమ రెడ్డి పని చేశారన్నారు. అలాంటి మా కుటుంబాన్ని మీది ఏ ఊరు అంటూ వ్యంగంగా మాట్లాడతావా అని బుగ్గనపై మండి పడ్డారు. వీధిలేక కాదు డోన్ కు వచ్చిందని, కర్నూలు ఎంపీ అభ్యర్థి బీసీ కోసం ఎంపీ పదవిని త్యాగం చేశానని అన్నారు.నీ పని అయిపోయిందని ఓటు తో బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, నాయకులు ఓబులాపురం శేషి రెడ్డి, లక్ష్మి రెడ్డి,శేషవని గౌడ్,కేశన్న గౌడ్, చిన్న నాగిరెడ్డి, భరత్ రెడ్డి,శీను యాదవ్,నారాయణ, మనోహర్ గౌడ్, ఓబులేశు, మోహన్ రెడ్డి, లక్ష్మన్న, లాలు, రంగడు,చనుగొండ్ల నాయకులు వెంకొబరవు,నాయుడు,జయన్న, బజారి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్ కు ఓట్లు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు-ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి

**విశాలాంధ్ర - నంద్యాల :**ఎన్నికల్లో జగనన్న ఫ్యాన్ కు ఓట్లు వేస్తే సంక్షేమ పథకాలన్నీ కొనసాగింపు అవుతాయని, చంద్రబాబు సైకిలు ఓట్లు వేస్తే సంక్షేమ పథకాలన్నీ ముగింపు అవుతాయని, ప్రజలు విజ్ఞతతో నిర్ణయం తీసుకోవాలని నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని 9వ వార్డులో కౌన్సిలర్ దండే నాగమ్మ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి, అలాగే నంద్యాలలో చేపట్టిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు, ఇటీవల విడుదల చేసిన వైఎస్సార్సీపీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 13వ తేది జరుగనున్న ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకొనే ఎన్నికలు మాత్రమే కాదని, రాష్ట్ర ప్రజల బంగారు భవిషత్తును నిర్ణయించే ఎన్నికలని పేర్కొన్నారు. జగనన్నకు ఓట్లు వేస్తే సంక్షేమ పథకాలు కొనసాగింపని, బాబుకు ఓట్లు వేస్తే సంక్షేమ పథకాలకు ముగింపని, ప్రజలు వీటిని గ్రహించాలని కోరారు. వివేకంతో అమూల్యమైన ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షుడు పడకండ్ల సుబ్రమణ్యం, దండే బొజ్జయ,ఆర్ల వెంకటస్వామి, దండే సుధాకర్, దండే శ్రీనివాసులు, చందు, తిమ్మయ్య, కటకం లక్ష్మనస్వామి, శశి మెడికల్ రామచంద్రయ్య,మార్కెట్ కలాం, వార్డు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఓబులంపల్లిలో ప్రచారం నిర్వహించిన గంగుల అవంతిక

మండలంలోని ఓబులంపల్లె గ్రామం లో ఆళ్ళగడ్డ శాసన సభ్యుడు గంగుల బ్రిజెంద్ర రెడ్డి (నాని) సోదరి గంగుల అవంతి రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆళ్ళగడ్డ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బ్రిజెంద్ర రెడ్డి (నాని)ని, నంద్యాల పార్లమెంటు అభ్యర్థి పోచా. బ్రహ్మానంద రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, జడ్పిటిసి రామ్మోహన్ రెడ్డి, రామిరెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

### రాజన్నకు చెంచుల ఆత్మీయ స్వాగతం

**విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం చెంచులతో టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డిఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.చెంచులకు పక్కాగృహాలుకట్టించడం, అడవిలోని హక్కులు చెంచులకే. చెంచుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు కృషి చేస్తా. బైర్లూటీ చెంచు గూడెం ఎన్నికల ప్రచారంలో బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు.

## జయసూర్యను భారీ మెజార్టీతో గెలిపించండి

**విశాలాంధ్ర-నందికొట్కూరు:** తెలుగుదేశం పార్టీ నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యను ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని టీడీపీ సీనియర్ నాయకులు సత్యంరెడ్డి, రఘురామిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నందికొట్కూరు మండలం, వడ్డెమాను, కొల్లబాపురం, కోనేటిమ్మ పల్లె, గ్రామాల్లో ఎలక్షన్ల ప్రచార కార్యక్రమంలో భాగంగా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జయ సూర్య రోడ్‌షో నిర్వహించారు. అనంతరం చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు గ్రామ ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు బ్యాలెట్ నెంబర్-2 సైకిల్ గుర్తు మీద వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచులు దామోదర్ రెడ్డి, రామచంద్రుడు, మాంద్ర సురేంద్ర నాథ్ రెడ్డి, గారు మాసూమ్ భాష, రఘు, యువరాజు, మోహన్, ప్రకాశం, బక్కన్న, సోల్మను, దుబ్బన్న, అబ్రహం, రవి, చంటన్న, సోల్మన్, రత్నం, గోకారి, విజయుడు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో బీసీ జనార్దన్‌రెడ్డి గెలిపించండి

**విశాలాంధ్ర-బనగానపల్లె :** బనగానపల్లె టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం సూపర్ సిక్స్ పథకాలు డోర్ టు డోర్ లో భాగంగా పట్టణంలోని 97, 98 బూతులలో పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, ముస్లిం మైనార్టీ నియోజవర్గ అధ్యక్షులు సలాం, మండల పరిధిలోని కాపురపల్లె సర్పంచుతులసిరెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి బీసీని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో కృష్ణారెడ్డి, తిమ్మరాజు, వెంకటేశ్వర్లు, పెద్దిరెడ్డి, మహబూబ్ బాషా, చంద్రశేఖర్ రెడ్డి, అత్తర్ కలం, ఇస్మాయిల్ ఖాన్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడండి

**విశాలాంధ్ర-ఆళ్లగడ్డ:** వైసీపీ రాక్ష స పాలనకు చరమగీతం పాడాల ని ఆళ్లగడ్డ ఉమ్మడి అభ్యర్థి భూమా అఖిలప్రియ,జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగెల రాం పుల్లారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం దొర్నిపాడు మండలంలోని చాకరాజువేముల, బుర్రారెడ్డిపల్లె, క్రిష్టిపాడు, కొండాపురం,దొర్నిపాడుల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలందరూ విసిగి వేసారి పోయారన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో వైసీపీ పాలనకు చరమగీతం పాడాలన్నారు. తాలూకా జనసేన ఇన్చార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ నవరత్నాల పేర్లతో ప్రజా సంక్షేమమని చెప్పి రూ.10 ఇచ్చి మన నుండి రూ.100లు దోచుకున్న ఘనుడు వైయస్ జగన్ అని ఆరోపించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఆళ్లగడ్డ ఉమ్మడి టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియను, నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిలను అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రచారంలో ఎస్ లింగందిన్నె సర్పంచు ఇరిగెల విశ్వనాథరెడ్డి, మద్దిలేటి, రాంపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గెలుపు కోసం అవుకులో విస్తృత ప్రచారం

**విశాలాంధ్ర-అవుకు:** బనగానపల్లె తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీసీ

జనార్ధన్‌రెడ్డికి మ ద్దతుగా ఎన్నికల ప్రచారంలో భా గంగా నిర్వహించి న ప్రజాగళం కా ర్యక్రమంలో మనో రమరెడ్డి, బీసీ క్షీరా రెడ్డి, బీసీ మౌర్య నాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చల్లా విజయ భాస్కర్ రెడ్డి మరియు కాశీపురం మెట్ల రామిరెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా శక్తి పథకం ద్వారా ప్రతి కుటుంబంలో 18 ఏళ్ళు నిండిన ప్రతి ఆడపడుచులకి ఆడబిడ్డ నెలకు 1500 రూపాయలను నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో తెలుగుదేశం ప్రభుత్వం నిధి కింద వస్తే జమ చేస్తుందని పేర్కొన్నారు. దీనితో పాటే తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15,000లు.అంతేకాకుండా అన్నదాత పథకం ద్వారా రాష్ట్రంలలో ని ప్రతి రైతుకు ఏడాదికి 20,000 రూపాయల ఆర్థిక సాయం అందించాలని తెలుగుదేశం నిర్ణయించిందని తెలిపారు. ఇక 2024 లో టీడీపీ, జనసేన పార్టీలు కలిసి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు రావడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 6 భవిష్యత్తు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు బీసీ క్షీరా రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

# ప్రచారంలో రామచంద్రయ్యకు పెరుగుతున్న ఆదరణ

## కర్నూలు అసెంబ్లీ ,పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు :** దేశ వ్యాప్తంగా పార్లమెంటుకు రాష్ట్రంలో అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికలలో ఇండియా కూటమిలో భాగస్వాములైన సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని శనివారం నగరంలోని సీపీఐ కార్యాలయం నందు సీపీఐ కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం సీపీఐ నగర సహాయ కార్యదర్శి సీ మహేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశం.ముఖ్య అతిథులుగా హాజరైన కర్నూలు పార్లమెంటు అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్, కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి షేక్ జిలాని భాషలు హాజరు కావడం జరిగింది. సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ కే జగన్నాథం, సీపీఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి హాజరై వారు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఉన్నదని 10 సంవత్సరాల పాటు భారతదేశ మతోన్మాదుల చేతుల్లో నలిగి పోయిందన్నారు. దళితులు, మైనార్టీలు ,క్రిస్టియన్లు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాలు రాక ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా అంగట్లో సరుకుల మాదిరి ప్రభుత్వం సంస్థలన్నిటిని అమ్మేస్తున్నటువంటి నరేంద్ర మోడీని గద్దెదించాల్సిన అవసరం ఉందన్నారు. నిత్యం హిందువుల జపం చేస్తూ ఈ దేశాన్ని 50 సంవత్సరాల వెనక్కి తీసుకుపోతున్న బిజెపికి ఎన్నికల్లో ప్రజలందరూ బుద్ధి చెప్పాలన్నారు. ఈ దేశానికి అన్నం పెట్టే రైతన్న రోడ్డు పాలు చేసిన ఘనుడు మోడీ అని కావున రైతన్న లు బాగుండాలంటే రైతు తీసుకున్న అప్పులన్నీ రద్దు కావాలంటే ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలన్నా ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకుండగా కాపాడుకోవాలన్న రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాల్సిందే అన్నారు. ఈ నెల 13వ తేదీ జరిగే పోలింగ్లో ప్రజలందరూ ఆలోచన చేసి హస్తం గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు ,నగర కార్యవర్గ సభ్యులు మాజీ కార్పొరేటర్ గిడ్డమ్మ ,ఈశ్వర్ ,బిసన్న ,జనార్దన్ రావు నగర్ శాఖ కార్యదర్శి భువన కుమార్ మార్క్స్ నగర్ శాఖ కార్యదర్శి రత్నమ్మ ,దర్మపేట శాఖ కార్యదర్శి ధరన్న ,స్వామి రెడ్డి నగర్ శాఖ కార్యదర్శి రామాంజిగౌడ్, గిరి ప్రసాద్ నగర్ శాఖ కార్యదర్శి నీలకంతప్ప ,ఎంజి నగర్ శాఖ కార్యదర్శి బాబయ్య ,పూలసుబ్బయ్య నగర్ శాఖ కార్యదర్శి కుమార్, ఇందిరమ్మ కాలనీ శాఖ కార్యదర్శి మున్ని ,మరియు వివిధ కాలనీల సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**విశాలాంధ్ర-పత్తికొండ:** ఇండియా కూటమి బలపరుస్తున్న సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి.రామచంద్రయ్య ఎన్నికల ప్రచారంలో ఓటర్ల నుండి విశేషణ ఆదరణ లభిస్తోంది. రామ చంద్రయ్య ప్రచారానికి ప్రజల నుంచి రోజు రోజుకి ఆదరణ పెరుగుతుంది. శనివారం సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, మండల కార్యదర్శి డి. రాజాసాహెబ్ తో కలిసి పత్తికొండలోని బండిగేరి, చౌడమ్మ కాలనీ, ముస్లింవీధి, చాకలివీధి, సుంకంగేటు మీదుగా రామకృష్ణనగర్, కోయనగర్, వడ్డేవీది, స్టేట్ బ్యాంక్ సర్కిల్ కూడలి వరకు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు వెంకట రాముడు, నాగరాజు, నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య, వాసులు ప్రచారం ముందు భాగంలో రామచంద్రయ్యను గెలిపించాలని కోరుతూ ఆలపించిన విప్లవగేయాలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార, ప్రతిపక్ష పార్టీలు నియోజకవర్గ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయకపోగా మోసపూరితపు హామీలతో ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు అడిగేందుకు వస్తున్న బిజెపి, తెలుగుదేశం, వైసీపీ పార్టీలను ఇంటికి సాగనంపుదామన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించినట్లయితే పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి తో పాటు, పట్టణంలో రోడ్ల విస్తరణ, ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల నుండి 100 పడకల స్థాయికి పెంచడం,టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు, పత్తికొండ చెరువును సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ గా మార్చి తాగునీటి సమస్యకు శాశ్వత పురస్కారం చూపుతామన్నారు. రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు, కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి,నాయకులు దస్తగిరి, ప్రజా సంఘాల నాయకులు గుండుభాష, ఎంకే.సుంకన్న,అల్తాఫ్, రామ చంద్ర, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

### సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి పి.రామచంద్రయ్యను గెలిపించండి

**తుగ్గలి:** రాష్ట్రంలో ఇండియా కూటమి సీపీఐ, కాంగ్రెస్ సిపిఎం, పత్తికొండ అసెంబ్లీ సీపీఐ అభ్యర్థి వి.రామచంద్రయ్య కంకి కొడవలిగుర్తుకి, కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకి ఓట్లు వేసి వేయించి గెలిపించవలసిందింగా ప్రజలను కోరారు.మండల పరిధిలోని ఎల్లమ్మ గుట్ట తాండ, రోళ్లపాడు, రోళ్లపాడుతాండ, బాట తాండ, మీటే తాండ, సూర్యతండా,బోడ బండ తాండ లలో ఓటర్లను కలసి అభ్యర్థించారు.ఈ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఆవుల శేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నబీరసూల్, మండల సీపీఐ కార్యదర్శి సుల్తాన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగార్జున, సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు, సీపీఐ నాయకులు బాబా తదితరులు తిరిగి ప్రచారం ముమ్మరం చేశారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే రైతులకు రూ.2 లక్షలు ఋణమాఫీ, తాగు, సాగునీరు అందిస్తామని తెలిపారు. తుగ్గలి మండలం లో చెరువులకు హంద్రీ నీవా కాలువ నుండి నీళ్లు మళ్లింపు చేసి తాగు నీటి సమస్యలు తీరుస్తామని తెలిపారు.

### రైతు కార్మిక, ఉద్యమ కారుడు రామచంద్రయ్యని గెలిపించండి

**వెల్దుర్తి:** రైతు, కార్మిక ఉద్యమ కారుడు పీ రామచంద్రయ్యను గెలిపించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ మునెప్ప కోరారు. శనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శులు మునెప్ప,రమేష్, మాట్లాడుతూ నిరంతరం పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధికై ప్రజా కార్మిక రైతు హక్కుల రక్షణకై అనేక పోరాటాలు నిర్వహిస్తూ సిపిఎం,కాంగ్రెస్ బలపరిచిన పత్తికొండ సీపీఐ అభ్యర్థి పోటీ చేస్తున్న ప్రజా నాయకుడు పి.రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు ఓటువేసి ఇండియా కూటమి కాంగ్రెస్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ లను చట్టసభలకు పంపించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ, టీడీపీ ప్రభుత్వాలు బిజెపి ప్రభుత్వాన్ని తొత్తులగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రజల హక్కులను తాకట్టు పెట్టాయని విమర్శించారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామన్న హామీని అడగడానికి కూడా పాలక పార్టీలు భయపడుతున్నారన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించడానికి చట్టసభల్లో కమ్యూనిస్టులు చాలా అవసరమన్నారు టీడీపీ, వైసీపీ పార్టీలు అవినీతితో కూరుకు పోయాయి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ రాష్ట్రాభివృద్ధి మరిచారన్నారు. రాష్ట్రాభివృద్ధి జరగాలన్న రాష్ట్ర హక్కులు కాపాడాలన్న ఇండియా కూటమిని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి చంద్రశేఖర్, మండల నాయకులు నాగమద్ది,గిరి, ఏసన్న, నాగరాజు, చిన్నమద్ది, రామాంజనేయులు పాల్గొన్నారు.

### మండలంలో సీపీఐ విస్తృత ప్రచారం

మండల పరిధిలోని కలగొట్ల, పుల్లగుమ్మి, అల్లగుండు, బుక్కాపురం, వెల్దుర్తి పట్టణంలో, పత్తికొండ నియోజకవర్గం ఇండియా కూటమిఅభ్యర్థిపి.రామచంద్రయ్య గెలుపు కోసం మండలంలో విస్తృతంగా ప్రజలను కోరుతూ ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్నారు.రాష్ట్రంలో ఈఅరాచకపు పాలన పోవాలంటే ఇండియా కూటమిఅభ్యర్థులని గెలిపించుకోవాలన్నారు. పత్తికొండ నియోజకవర్గ సిపిఐ అభ్యర్థి పి రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తు కర్నూలు ఎంపీ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ హస్తం గుర్తు ఓటును వేసి గెలిపించాలని మండల కార్యదర్శి టి.కృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, చిన్నమాదులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డులో సమస్యలు పరిష్కరిస్తా

### మార్కెట్‌యార్డులో ప్రచారం నిర్వహించిన టి.జి.భరత్

**విశాలాంధ్ర-బ్యూరో కర్నూలు:** వ్యవసాయ మార్కెట్ యార్డులో పేరుకుపోయిన సమస్యలను తాను గెలిచిన తర్వాత పరిష్కరిస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. శనివారం. నగరంలోని కొత్త బస్టాండు సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డులో టి.జి. భరత్ ప్రచారం నిర్వహించారు. హోల్‌సేల్ రిటైల్ దుకాణాదారులు, కూరగాయల వ్యాపారస్తులు, మార్కెట్‌కు వచ్చిన ప్రజలతో టి.జి. భరత్ మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరించారు. ఎన్నికల్లో తప్పకుండా సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. కర్నూలు ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోతో పాటు కర్నూలు కోసం తాను ప్రత్యేకంగా ఆరు గ్యారెంటీలు తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం వెంకటరమణ కాలనీలోని పార్కులో టి.జి భరత్ వాకర్స్‌తో మాట్లాడారు. టీ కొట్టులో పెద్దలు, యువకులతో మాట్లాడి తనను గెలిపిస్తే కర్నూలును అభివృద్ధి చేస్తానని వివరించారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ, జనసేన నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**విశాలాంధ్ర-పత్తికొండ:** ఎన్నికల విధులు నిర్వర్తించే పోలింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది, వీడియో గ్రాఫర్స్, డ్రైవర్స్ మొదలగువారు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి తెలిపారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా గవర్నమెంట్ హై స్కూల్ నందు 6,7,8, తేదీల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటరు తన ఎపిక్ కార్డు కానీ, భారత ఎన్నికల సంఘం చే గుర్తించబడిన ఏదైనా ఇతర గుర్తింపు పత్రంతోపాటు, తన యొక్క ఎన్నికల విధుల నియామక పత్రంతో హాజరై ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితా ప్రకారం 40% వికలాంగత్వం కలిగిన దివ్యాంగులు, 85 ఏళ్ల పైబడిన వృద్ధులకు ఇంటి దగ్గరే ఓటు వేసేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు.

## అప్పుల బాధ తాళలేక ఉరి వేసుకొని ఆత్మహత్య

**విశాలాంధ్ర-ఆలూరు:** చిప్పగిరి మండలం రామదుర్గం గ్రామానికి చెందిన ఈడిగ మనోజ్ కుమార్ (34) ఆలూరులో నివశిస్తున్నాడు. జేసీబీ నడుపుతూ జీవనం కొనసాగించేవారు.అప్పులబాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం అప్పులబాధ తాళలేక తీవ్ర మనస్థాపం గురై శనివారం ఉదయం 3 గంటల సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

**విశాలాంధ్ర-కౌతాళం రూరల్ :** ప్రజా సమస్యలు పరిష్కరించడంలో దురాశ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలుగు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అడివప్పగౌడ్ అన్నారు. శనివారం ఉదయం మండల పరిధిలోని చూడి, బాపూరం గ్రామపంచాయతీలలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని గ్రామాలలో తాగునీరు లేక ప్రజలు వంకలు వాగులు మీద ఆధార పడవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. మద్య నిషేధం అంటూ అక్రమమద్యానికి తెరలేపిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు.

**20 కుటుంబాలు టీడీపీలో చేరిక :** గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన నాగమ్మ, ముత్తమ్మ ,సోనియమ్మ, ఎలీషా, దేవరాజు ,సుందర్ కొంత మంది టీడీపీలో చేరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం గౌరవం లభిస్తుందన్నారు.తెలుగు యువత నాయకులు సురేష్, వీరేష్, చూడి సురేష్, చిన్న సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ లోకి చేరిన గడ్డం లక్ష్మినారాయణరెడ్డి

**విశాలాంధ్ర-ఎమ్మిగనూరు :** టీడీపీ నాయకులు గడ్డం లక్ష్మీనారాయణరెడ్డి ఎమ్మిగనూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుక సమక్షంలో టీడీపీలో చేరారు. శనివారం బుట్టా రేణుక గడ్డం లక్ష్మీ నారాయణకు వైసీపీ కండువ కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు.

వేలాది మద్దతుదారులతో జన జాతర మధ్యలో గడ్డం నారాయణరెడ్డికి బుట్టా రేణుక పార్టీ కండువా కప్పి వైసీపీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బుట్టా శివ నీలకంత, వైసీపీ మండల అధ్యక్షులు శివారెడ్డిగౌడ్, హాలహర్వి సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి, వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాస్ రెడ్డి, హాలహర్వి గ్రామ పంచాయతీ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి రామచంద్రయ్యను ఆశీర్వదించాలని తనయ విస్తృత ప్రచారం

**విశాలాంధ్ర-పత్తికొండ:** ఇండియా కూటమి బలపరుస్తున్న సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి తన తండ్రి పి. రామచంద్రయ్యను ఆశీర్వదించాలని తనయ సమతా ప్రియదర్శిని ఓటర్లను కోరారు. శనివారం పట్టణంలోని టీచర్స్ కాలనీ, నరసింహారెడ్డి నగర్, యశోద గార్డెన్ కాలనీల్లో ఇంటింటికి తిరిగి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేసే ఉద్యమ నాయకుడు పి.రామ చంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు, కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు నెట్టికంటయ్య, మహిళలు సాలమ్మ, భూలక్ష్మి, సరోజమ్మ, నరసమ్మ, హుస్సేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

**క్రిష్ణగిరి :** సీపీఐ రామచంద్రయ్యకు కంకి కొడవలి గుర్తుకే మీ ఓటు వేయాలని, సీపీఐ కోడుమూరు మండల కార్యదర్శి బి.రాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని కంబాలపాడు అమకుతాడు తదితర గ్రామాల్లో ఇండియా కూటమి ఆధ్వర్యంలో కంకి కొడవలిపై మరియు హస్తం గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశారని, రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వలేదని ఆయన విమర్శించారు. కూటమితో పోటీచేస్తున్న సీపీఐ కంకి కొడవలి గుర్తుకు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాంపల్లి హస్తంపై వేసి గెలిపించాలని ఉపాధి కూలీలను కోరారు. కోడుమూరు సీపీఐ నాయకులు ఆటో మధు, చిన్న బజారి, ఎరుకలి నాగన్న, గొల్ల సుంకన్న ,ఎర్రగుడి నాయుడు, కత్తి సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్పం కోసం పనిచేసే నాయకులనే గెలిపించాలి

**విశాలాంధ్ర-పెద్దకడబూరు :** ప్రజా సంకల్పం కోసం పనిచేసే నాయకులనే గెలిపించాలని ఇండియా కూటమి మంత్రాలయం నియోజకవర్గ అభ్యర్థి మురళీ కృష్ణ దొర, గోవర్ధన్ రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఇండియా కూటమి అభ్యర్థి మురళీ కృష్ణ దొర హస్తం గుర్తుకు ఓటు వేయాలని విస్తృత ప్రచారం నిర్వహించారు . ఇండియా కూటమితోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే తొమ్మిది గ్యారెంటీ పథకాలతో అందరికీ మేలు జరుగుతుందని వెల్లడించారు. మే 13న జరగే ఎన్నికల్లో ఇండియా కూటమి మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ కృష్ణ దొరకు, కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి రాంపుల్లయ్య హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనందరాజు,లక్ష్మన్న, సీపీఐ నాయకులు జాఫర్ పటేల్, దస్తగిరి, హనుమంతు, గోపాల్, నాగేష్, సీపీఎం నాయకులు పరమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిక్కన్న, నాగరాజు, గిడ్డయ్య, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి కల్పన,నగర అభివృద్ధికి నిర్దిష్ట ప్రణాళికలతో వస్తున్నా..ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించండి

**విశాలాంధ్ర - కర్నూలు సిటీ :** కర్నూలు అభివృద్ధి, నిరుద్యోగ నిర్మూలన, ఉపాధి అవకాశాలకు పెద్దపీట వేస్తూ, మహిళలకు, ఉపాధి అవకాశాలు పెంచి, కర్నూలు నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చి దిద్దేందుకు నిర్దిష్ట ప్రణాళికలతో ప్రజల ముందుకు వచ్చానని, ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని వైసీపీ ఎమ్మెల్యేగా అభ్యర్థి ఇంతియాజ్ అన్నారు. శనివారం, వైసీపీ పార్టీ ఎన్నికల కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను అభ్యర్థి గా, ప్రకటించిన తరువాత, 50రోజులు, ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని వార్డులలో పర్యటిస్తూ ప్రజలను కలిసినపుడు పలు సమస్యలను గుర్తించానని అన్నారు. ఏ ఇంట్లో చూసిన, డిగ్రీలు, ఇంజనీరింగులు, చదివి యువతీ, యువకులు, ఉద్యోగాలు లేక, నిరాశతో ఉన్నారని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లు ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తామని అన్నారు. కర్నూలు నగరం హైదరాబాద్, బెంగళూరు లాంటి నగరాలకు, మధ్యలో ఉందని, ఐటీ కంపెనీలతో మాట్లాడి, స్టార్ట్ అప్,లు, కర్నూలు నగరంలో ఐటీ పార్క్ అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. నగరానికి త్రాగు నీటి సమస్య ఉందని, గెలిచిన తరువాత, అదనంగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం గానీ, నగరానికి, ఇతర జలాశయాలనుంచి, పైప్ లైన్ వేసి, నీరు వచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ ఏడాది వర్షాలు లేక తీవ్ర వర్షభావ పరిస్థితి లు, ఎదుర్కుంటున్నామని, అన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యకొరకు, ఐ ఐ టీ, నుంచి నిపుణులను పిలిపించి, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. సెర్ప్ సి ఈ ఓ, గా పనిచేసిన అనుభవంతో, మహిళలకు, ఇంటి వద్దనుంచే ఆదాయాన్ని పెంచుకునే విధంగా యూనిట్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. పేద పిల్లలు, ప్రతిభ ఉన్న పిల్లలు ఐ ఏ యస్, ఐ పి యస్, లాంటి, ఉన్నత పదవులు సాధించడానికి, నగరంలో స్టడీ సర్కిల్ లను ఏర్పాటు చేస్తానని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, ఆదర్శం, అంటూ ముందుకు సాగుతున్నానని, ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, అన్నారు. సమయ భావం వల్ల, ఎక్కువ మంది ప్రజలను కలవలేకపోయిన ప్రజలు నన్ను ఆశీర్వాదించి యం యల్ ఏ, గా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.మాజీ శాసన సభ్యులు యస్వీ వి. మోహనరెడ్డి మాట్లాడుతూ, జగనన్న సంక్షేమ పథకాలు, పొందిన ప్రజలందరూ, తిరిగి జగన్ ను, ముఖ్యమంత్రిని చేయాలనీ, ఉన్నారని, ఇంతియాజ్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించమని ప్రజలను కోరారు. టీడీపీ, బీజేపీ, జనసేన, పార్టీ ల, మేనిఫెస్టోలు, ఒకరివి, ఒకరికి, నచ్చడం లేదన్నారు. టీడీపీ ప్రచారాల్లో బీజేపీ నాయకులు ఎక్కడ కలిసి ప్రచారం చేయడం లేదన్నారు.4% రిజర్వేషన్ తీసేయమని చెప్పే ధైర్యం చంద్రబాబు కు లేదని, మైనారిటీలను రెండు పార్టీలు మోసం, చేస్తున్నాయని అన్నారు. వైసీపీ పార్టీ లో ఎవరొచ్చి చేరిన ఆహ్వానిస్తామని, అందరిని కలుపుకుని పనిచేసి, మూడో సారీ, వైసీపీ జండా, కొండారెడ్డి బురుజు పై ఎగరేస్తామని అన్నారు.

## అభ్యుదయ రచయితల సంఘం నూతన కమిటి ఎన్నిక

**విశాలాంధ్ర-కర్నూలు :** అరసం నూతన కమిటీని శుక్రవారం నగర ప్రథమ మహాసభలో నూతన కమిటి ఎన్నికల జరిగింది. ఎస్టీయు భవన్ లోజిల్లా అధ్యక్షుడు ప్రహ్లాద్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా కర్నూలు నగర శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డా.ఎం.హరికిషన్,అధ్యక్షురాలు రాణి లీలావతి,ప్రధాన కార్యదర్శి ప్రమోద్ చక్రవర్తిని ,ఉపాధ్యక్షులు మీసాల రఘు, నాగరాజు, రాజారమేష్, సహాయ కార్యదర్శులు, చిన్ననారాయణ,డా.కొప్పాల తిరుపతి బోయశేఖర్, దాసరి వెంకటరమణ, మహిళా కార్యదర్శులుగా కుమారి శ్రీలతారావు, హసీనాబీ, కార్యవర్గ సభ్యులుగా 13 మందిని, గౌరవ సలహాదారులుగా అజీజ్, జేవీ.కృష్ణయ్య, అదవాని హనుమంతప్ప, చిన్నావుల వెంకటరాజారెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర శాఖ అధ్యక్ష కార్యదర్శులు రాచపాళెం చంద్రశేఖర రెడ్డి, వల్లూరు శివప్రసాద్ లు తమ ఆమోదాన్ని తెలుపుతూ ఈ నూతన కమిటీ అభ్యుదయ,ప్రగతిశీల భావాలతో కూడిన సాహిత్యాన్ని విస్తృత పరచడానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించినట్లు అరసం జిల్లా అధ్యక్షకార్యదర్శులు కలం ప్రహ్లాద్, కొత్తపల్లి సత్యనారాయణ తెలిపారు.

### ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**విశాలాంధ్ర-కర్నూలు:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో కర్నూల్ నగరం సిఆర్ భవన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు .ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అనేక మాయ మాటలు చెబుతూ ప్రభుత్వ నిబంధనలనుతుంగలో తొక్కుతూ పాఠశాలలకు పర్మిషన్లు లేక పోయినా అండర్ కాంట్రాక్షన్స్ బిల్డింగ్లలో అడ్మిషన్లు నిర్వహిస్తా ఉన్నారని వీటిని తక్షణమే ఆపివేయాలని ఆయన డిమాండ్ చేశారు అదే విధంగా కర్నూల్ నగరంలో ఉన్నటువంటి భాష్యం పాఠశాల కూడా విద్యార్థులకు డేట్లు బాగున్నాయి మంచి ముహూర్తాలు ఉన్నాయి అని చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రులను ప్రలోభ పెడుతూ ముందస్తుగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు అని అటువంటి భాష్యం స్కూలు పైన తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా నారాయణ పాఠశాల కూడా జోహరాపురం రోడ్డులో బిల్డింగ్ పూర్తి కాకపోయినా కూడా అక్రమంగా అడ్మిషన్లు నిర్వహించుకుంటూ ఉన్నారని వాటి మీద కూడా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి గారిని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో పాఠశాలల మీద ప్రత్యక్ష ఆందోళన నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో ఆఫీస్‌ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు పాఠశాలలు కూడా తక్షణమే వారు నిర్వహిస్తున్నటువంటి అక్రమ అడ్మిషన్లను ఆపివేసుకోవాలని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి అశోక్, శ్రీను, మౌలాలి, కృష్ణా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రోడ్డు మెటీరియల్ తరలిస్తున్న వారికి అపరాధ రుసుము వసూలు

**విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు :** సర్వే నంబరు 413 పబ్లిక్ కల్లూరు మండల పరిధిలోని తడకనపల్లె గ్రామం రోడ్డు మెటీరియల్ అక్రమంగా కోరించే జరుగుతుందని విషయాన్ని ఉపగ్రహ చాయ చిత్రం ద్వారా తెలుసుకొని ఎవరు చేస్తున్నారని విషయాన్ని విజిత పరచుకొన్న లక్ష్మీ సాయి నాత స్టోర్స్ క్రషర్ ప్రొప్రేటర్ కే వరలక్ష్మి అక్రమంగా చేస్తున్న రోడ్డు మెటీరియల్ తరుముతున్న వారికి నోటీసు ఇవ్వడం జరిగింది. నోటి సంభందించి ఆమెకు రూ.3లక్షల అపరాధ రుసుము విధించగా వారు చెల్లించారని జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ టి.రాజశేఖర్ విలేకరులతో తెలిపారు.


మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 05, మే 2024



## నేను రెడీ..మీరు సిద్ధమా..!

### మీరేమి అభివృద్ధి చేశారో చెప్పండి-నా అభివృద్ధి ఏమిటో చూపిస్తా రండి

**విశాలాంధ్ర-డోన్ రూరల్ :** ఎంపీగా మీరు కర్నూలు జిల్లాలో ఏం అభివృద్ధి చేశారో చెప్పండి.. నేను చూడడానికి నేను రెడీగా ఉన్నానని.. నేను రెండున్నర ఏళ్లకాలంలో మంత్రిగా ఉండి జిల్లాకు ఏం చేశానో రాండి చూపిస్తాను అంటూ డోన్ టీడీపీ అభ్యర్థి కోట్లకు మంత్రి బుగ్గన సవాల్ విసిరారు. అనవసరంగా నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ అంటూ ప్రతి గ్రామంలో మాట్లాడడం సరి కాదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం డోన్‌లోని బుగ్గన నివాసంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 ఏళ్ల వయసులో మీరేం మాట్లాడుతున్నారో కాస్త ఆలోచించి మాట్లాడాలని కోట్లకు సూచించారు. మీరు మీ ఉన్నత మీ హుందాతనాన్ని పోగొట్టుకోవద్దని సూచించారు.మీ తండ్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి అంటే తమకు అభిమానంతో కొన్ని మాట్లాడలేకపోతున్నానన్నారు. నేను ఏ విధంగా ఆర్థిక నేరస్తుడని నిరూపించాలన్నారు.నేను ఇన్కమ్ టాక్స్, సేల్స్ టాక్స్ చెల్లించానని ఏవిధంగా ఆర్థిక నేరస్తుడనో నిరూపించాలన్నారు. ఈ ప్రభుత్వం అప్పులు మేమే ఎలా కడతామాని, చంద్రబాబు తన హయాంలో చేసిన లక్షల కోట్ల అప్పులు తానే కడతారా అని ప్రశ్నించారు.కోవిడ్ సమయంలో శానిటైజర్ వాడడం తప్పా? ఆ సమయంలో వాడకుంటే కదా తప్పు కదా అన్నారు.ఆస్తులు సహా ప్రతి వివరాలు , దానికి సంబంధించిన ధృవ పత్రాలు పక్కాగా రిటర్నింగ్ అధికారికి సమర్పించామని అనవసరంగా కోట్ల దగ్గర ఉన్న న్యాయ వాదులు తప్పు దొవా పట్టిస్తున్నారన్నారు.కావున కోట్ల మాట్లాడేటప్పుడు కాస్త అలోచించి మాట్లాడాలన్నారు.

## కూటమి మేనిఫెస్టో ఓ అసాధ్యాల చిట్టా -ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథరెడ్డి

**విశాలాంధ్ర-ప్యాపిలి:** తెలుగుదేశం పార్టీ ఇటీవల కూటమి విడుదల చేసిన మేనిఫెస్టో ఓ అసాధ్యాల చిట్టా అని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. అవి ఆచరణలో సాధ్యమయ్యేవి కావని ఆయన స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి మోదీ ఫోటో లేకుండానే మేనిఫెస్టోను విడుదల చేయడమే అందుకు నిదర్శనమన్నారు. మేనిఫెస్టో విడుదల సందర్భంగా కూటమి మేనిఫెస్టోను బీజేపీ ఏపీ ఇన్ఛార్జ్ సిద్ధార్థ్ సింగ్ కనీసం ముట్టుకోవడానికి కూడా ఇష్టపడక తిరస్కరించడం మరో ఉదాహరణగా మంత్రి బుగ్గన పేర్కొన్నారు. చంద్రబాబు మాటలు, హామీలంటే అలా ఉంటాయని..ప్రజలు అప్రమత్తతో మెలగాలని మంత్రి బుగ్గన పిలుపునిచ్చారు. శనివారం ప్యాపిలి మండలంలోని మునిమడుగు, అలేబాద్ తండా, అలేబాదు, గార్లదిన్నె, ఊటకొండ, గ్రామాలలో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ లో సూపర్ లేదు..సిక్స్ లేదు..ఇప్పటికే పింఛన్ ను ఎత్తేశారన్నారు.వెనుకబడిన ప్రాంతమైన డోన్ లో పుట్టిన వాడిగా తాగునీటి కష్టాలను తెలుసుగనకే అవి ముఖ్యమంత్రికి వివరించి ఆయన సహకారంతో రూ.351 కోట్లు ఖర్చుపెట్టి వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును సాధించుకున్నామన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ ద్వారా 100కి.మీ మేర పైప్ లైన్ నిర్మించి మరీ డోన్ నియోజకవర్గంలోని ఇంటింటికి తాగునీరు అందించే సమయం దగ్గరపడిందన్నారు. నలభైఏళ్లుగా ఏ నాయకుడు పట్టించుకోకున్నా ఎదురుచూశారు..ప్రాజెక్టు ద్వారా ఇప్పటికే బేతంచెర్లకు నీటి సరఫరా జరుగుతున్న నేపథ్యంలో మరో రెండు నెలలు ఆగితే పుష్కలంగా తాగునీరందిస్తామని స్పష్టం చేశారు. ఇన్నాళ్లు పెద్దపెద్ద పదవులు అనుభవించినా ఆ దిశగా పరిష్కారం కోసం ఆలోచించని వారంతా ఇపుడు డోన్ కు వచ్చి ప్రేమ ఒలకబోస్తున్నారన్నారు. వచ్చిన పదిహేను రోజుల కాలంలోనే వరుస ఘర్షణలతో కూటమి పాత రోజుల కక్షలను ప్రజలకు గుర్తు చేస్తున్నారన్నారు. ప్యాపిలి, చిన్నపూదెళ్ల, పెద్దబుజర్ల, తాడూరు గ్రామాల్లో రౌడీయిజమే అందుకు నిదర్శనమన్నారు. అభివృద్ధి గురించి మాట్లాడే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి సొంత గ్రామం లద్దగిరి నుంచి కోడుమూరుకి వెళ్లే 20 కి.మీ దూరానికే గంటన్నర సమయం పట్టేలా ఉన్న అధ్వాన్న రోడ్లను ఎందుకు బాగుచేయలేకపోయారో చెప్పాలన్నారు. డోన్ లో అభివృద్ధి లేదనడం, కోట్ల అభివృద్ధి గురించి మాట్లాడడం రెండూ హాస్యాస్పదమన్నారు. అలేబాదు తండా మహిళలు మంత్రి రాకతో లంబాడి నృత్యాలు చేస్తూ తమ సంతోష స్వాగతం పలికారు. తండాలో స్థానిక సేవాలాల్ మారెమ్మ ఆలయాన్ని మంత్రి బుగ్గన దర్శించుకున్నారు. మునిమడుగులో మహిళలతో మంత్రి బుగ్గన ప్రత్యేకంగా మాట్లాడారు. నీటి కొరత ఇంకొన్ని రోజుల్లో తీరుతుందన్నారు. అలేబాదు శాలువాలు, గజమాలలతో మంత్రి బుగ్గనను ఘనంగా సత్కరించారు. మహిళలు నీటి సమస్య ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో నీటి సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బోరెడ్డి రెడ్డి శ్రీరామిరెడ్డి, మెట్టు.వెంకటేశ్వర్ రెడ్డి, అలేబాదు బాలయ్య, ప్రవీణ్ కుమార్, వెంకటేష్ నాయక్, మునిమడుగు భాస్కర్ నాయుడు, గార్లదిన్నె నాయకులు రామసుబ్బయ్య, గోపాల్ రెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా అక్రమ మద్యం పట్టివేత

**విశాలాంధ్ర- తుగ్గలి:** ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల సమయంలో పోలీసులు గ్రామాలలో ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ తరుణంలో సమాచారం మేరకు పత్తికొండ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తన సిబ్బందితో కలసి తుగ్గలి మండల పరిధిలోని శభాష్ పురం గ్రామంలో జరిపిన మెరుపు దాడులలో అక్రమంగా నిలువ చేసిన మద్యం ను స్వాధీన పరుచుకున్నారు. శనివారం జరిపిన దాడులలో టెట్రా పాకెట్స్ పెట్టెలు 90,మరిన్ని బీరు పెట్టెలు,వివిధ బ్రాండ్లకు చెందిన హాఫ్ బాటిల్ పెట్టెలు,ఫుల్ బాటిల్ పెట్టెలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.గ్రామంలో పలువురు ఇళ్లల్లో అక్రమ మద్యం భద్రపరిచినట్లు తెలుస్తుంది. అక్రమంగా నిల్వచేసిన మద్యంను పోలీసులు స్వాధీనం చేసుకొన్నట్లు సమాచారం. ఈ నెపంలో గ్రామంలో స్వల్ప ఉద్రిత చోటు చేసుకున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు ఆ గ్రామానికి చేరుకొని భారీ బందొబస్తు ఏర్పాటు చేశారు. గ్రామంలో ఎప్పుడు ఏమి జరుగుతుందో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలో ఎవరెవరు ఇళ్లలో మద్యాన్ని స్వాధీనపరచుకున్నట్లు అక్రమ మద్యం పట్టివేతపై సంబంధిత అధికారులు ఇచ్చే సమాచారంపై ఆధారపడి ఉంటుంది.

## విధి నిర్వహణలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

**విశాలాంధ్ర- కర్నూలు :** ఎన్నికలలో నిష్పక్షపాతంగా వ్యవహరించడంతో పాటు ఎన్నికల విధుల పట్ల బాధ్యతా యుతంగా ప్రవర్తించాలని పోలీసు స్పెషల్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా పోలీసు అధికారులకు సూచించారు.శనివారం కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికల నిర్వహణ, భద్రతా చర్యలపై స్పెషల్ పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా, అదనపు డిజి (లా అండ్ ఆర్డర్) శంఖబ్రత బాగ్చి సమావేశం నిర్వహించారు. సమావేశంలో జనరల్ అబ్జర్వర్లు జాఫర్, మీర్ తారిఖ్ అలీ, జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, పోలీసు పరిశీలకులు ఉమేష్ కుమార్, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ భడాదియా పాల్గొన్నారు..ఈ సందర్భంగా పోలీసు స్పెషల్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా మాట్లాడుతూ మంచి దేశం, మంచి భవిష్యత్తు, మంచి సమాజం ఏర్పడాలన్న ఉద్దేశ్యంతో ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా పోలీసులు తమ పని తాము చేయాలని సూచించారు..విధి నిర్వహణలో ఎక్కడా రాజీ పడవద్దని, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.. పోలింగ్ రోజున ఈవిఎం యంత్రాలను తరలించే వాహనాలు మధ్యలో ఎక్కడా ఆగకుండా నేరుగా స్ట్రాంగ్ రూమ్ కే చేరాలన్నారు. పైలట్ కాన్వాయ్ వెనుక రివర్స్ కెమెరా ఉండాలని, అందులో ఈవిఎం యంత్రాలను తరలించే వాహనాల దృశ్యాలు పూర్తిగా రికార్డ్ అయ్యేలా చూడాలన్నారు. ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియాలో ఎటువంటి అసత్య ప్రచారాలు జరగకుండా వెనువెంటనే పరిష్కరించాలన్నారు. హెూమ్ ఓటింగ్/పిడబ్ల్యుడి ఓటర్లకు వినియోగించుకునే ఓటు హక్కు గురించి రాజకీయ పార్టీలకు షెడ్యూల్ ఇచ్చి వారి నుంచి అక్నాలెడ్జెంట్ తీసుకోవాలన్నారు.. పోలింగ్ కు వినియోగించే ఈవీఎంలు, శిక్షణ కార్యక్రమానికి వినియోగించే ఈవీఎంలను ప్రత్యేకంగా ఉంచాలన్నారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే ఏ విధంగా స్పందించాలి అనే అంశంపై టెస్ట్ కాల్ నిర్వహించాలన్నారు.. జిల్లాకు కేటాయించిన అబ్జర్వర్లు పోలింగ్ సజావుగా జరుగుతుందో లేదో పరిశీలించాలని సూచించారు..అంతకు ముందు జిల్లా కలెక్టర్, ఎస్పీ జిల్లాలో ఎన్నికల నిర్వహణ సందర్భంగా తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు..సమావేశంలో కర్నూలు రేంజి డీఐజీ సి.హెచ్. విజయా రావు,అడిషనల్ ఎస్పీ నాగరాజు, ఎస్ డి పి వో లు పాల్గొన్నారు.

## వైసీపీతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం

**విశాలాంధ్ర-ఆళ్లగడ్డ :** వైసీపీతోనే అభివృద్ధి..సంక్షేమం సాధ్యమని రాష్ట్ర జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోనియాదవాడ అసుల పల్లె చిన్నదస్తగిరిరెడ్డి, బాలదస్తగిరిరెడ్డి, చలపతి రెడ్డి, సహదేవ రెడ్డి, రాజారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీని వీడి 20 కుటుంబాలు వైసీపీలో చేరాయి. వీరికి పార్టీ కండవా కప్పి పార్టీలోకి గంగుల ప్రభాకర్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమను నమ్మి పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమ కుమారుడు గంగుల నానిని గెలిపించాలన్నారు. ఎంపిపి రాఘవేంద్రరెడ్డి, జడ్పీటీసి రాచంరెడ్డిరామ్మోహన్ రెడ్డి, గోపవరం నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సరిహద్దు తనిఖీ కేంద్రాల్లో ప్రత్యేక నిఘా పెంచండి

**విశాలాంధ్ర - నంద్యాల:** పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. కె. శ్రీనివాసులు అన్నారు. పట్టణ శివారు ప్రాంతాలలోని చెరువు కట్ట, తమ్మరాజుపల్లె వద్ద ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల్లోని చెక్ పోస్ట్ ల వద్ద నిత్యం అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సిబ్బందిని ఆదేశించారు. చెక్ పోస్ట్ టీంలకు కేటాయించిన బాధ్యతలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ ఓటర్లను ప్రలోభ పెట్టె నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకెళ్లే వాహనాలపై మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా నగదు, నగలు తరలిస్తే సీజ్ చేయాలన్నారు. రూ.50 వేలకు మించి నగదు, పెద్ద మొత్తంలో నగదు ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు.

### టీడీపీతోనే పేదల సంక్షేమాభివృద్ధి సాధ్యం

**విశాలాంధ్ర -జూపాడుబంగ్లా:** రాష్ట్రంలోని పేదల సంక్షేమాభివృద్ధి ఒక్క తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమని ఆపార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మందడి నారాయణరెడ్డి, క్లస్టర్ కో-ఆర్డినేటర్ గిరీశ్వర్ రెడ్డి తెలిపారు. నంద్యాల పార్ల మెంటు టీడీపీ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి

నందికొట్కూరు నియోజకవర్గ మ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య ఆదేశాల మేరకు శనివారం మండలంలోని తరిగోపుల గ్రామంలో టిడిపి ఎన్నికల శంకరావం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మందడి నారాయణరెడ్డి, క్లస్టర్ కొఆర్డినేటర్ గిరీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి తోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని వారన్నారు. ఒక ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని వారు అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజలకు అందుబాటులో ఉండేది కాదని మేనిఫెస్టో ద్వారా ప్రజలకు ఎలాంటి ఉపయోగం జరగలేదని వారు అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలలో రోడ్లు డ్రైనేజీలు చాలా అధ్వానంగా ఉన్నాయని వారన్నారు . గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి సంక్షేమం జరగలేదని వారన్నారు .రాష్ట్రంలోని ప్రజలందరూ జగన్ రెడ్డి రాక్షస పాలనకు ఓట్ల ద్వారా తగిన బుద్ధి చెప్పడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ఈనెల 13న జరగబోయే ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి వేయించి నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయ సూర్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు వారు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షులు మందడి దొరబాబు రెడ్డి, నాగార్జున రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, చాకలి నాగేశ్వరరావు ,ఎల్లమ్మ నాయుడు, రాఘవేంద్ర ,తిరుపతయ్య, కురువ మధు ,రమేష్ బాబు టిడిపి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ ఎలాంటి పొరపాట్లు జరగకూడదు

**విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు :** అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మే 6,7,8 తేదీల్లో ఫెసిలిటేషన్ సెంటర్, హెూం ఓటింగ్ ప్రక్రియ నిర్వహణ లో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని సంబంధిత రిటర్నింగ్ అధికారులను జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన ఆదేశించారు.శనివారం ఉదయం పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ హెూం ఓటింగ్, వెబ్ కాస్టింగ్, ఈవిఎమ్ కమిషనింగ్, ఓటర్ స్లిప్ ల పంపిణీ తదితర అంశాల పై రిటర్నింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 6,7,8 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లు నిర్వహిస్తున్నామనే విషయాన్ని వివిధ వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేయడంతో పాటు బల్క్ ఎస్ఎంఎస్ రూపంలో అన్ని రకాల ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలింగ్ సిబ్బందికి పంపించాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు..ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది అందరూ తమ ఓటు హక్కు కలిగి ఉన్న అసెంబ్లీ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఇతర జిల్లాలో ఓటు ఉన్నవారైతే వారు పని చేస్తున్న నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలోనే ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన రెండవ ర్యాండమైజేషన్ శనివారం అబ్జర్వర్ల సమక్షంలో నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాలకు పంపడం జరుగుతుందని, అందుకు సంబంధించిన కమిషనింగ్ రేపు సాయంత్రం లోపు పూర్తి చేయాలన్నారు.ఓటర్ స్లిప్ పంపిణీ వేగవంతం చేయాలని, మే 7 వ తేది నాటికి పంపిణీ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాలను, వాష్ రూమ్ లను శుభ్రం చేయించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు పోలింగ్ కేంద్రాలలో షామియానా, కుర్చీలు, త్రాగు నీరు ఏర్పాట్లు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎంపిడిఓ లను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 100 శాతం వెబ్ కాస్టింగ్ అమలు చేయడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు..వెబ్ కాస్టింగ్ కి సంబంధించి సిసి కెమెరాలు వచ్చాయని, వాటిని సంబంధిత నియోజకవర్గాలకు పంపడం జరిగిందని, మే 10 వ తేది నాటికి సిసి కెమెరాలు ఏర్పాటు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.. తదుపరి ట్రైల్ రన్ నిర్వహించి ఏ విధంగా పని చేస్తున్నాయో పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.మే 9,10,11 వ తేదీలలో పెద్ద ఎత్తున స్వీప్ యాక్టివిటీ కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

## వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం టీడీపీ నేతలు

**విశాలాంధ్ర - నంద్యాల :** నంద్యాల వైద్యుల ఆత్మీయ సమావేశం స్థానిక సూరజ్ గ్రాండ్ హెూటల్ సమావేశ భవనంలో డా. ఖలీల్ సోహెల్ నిర్వహణలో నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ వైద్యుల విభాగం అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, టిడిపి నాయకులు డాక్టర్ రవికృష్ణ, రాష్ట్ర దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైద్యుల సమస్యలను గురించి డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ మధుసూదన్ రెడ్డి వివరించారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ద్వారా చొరవ చూపించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ఎండి ఫరూక్, డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైద్యుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రితో మాట్లాడి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఐఎంఏ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రుల దగ్గర ఏదైనా సమస్యలు ఏర్పడితే వారికి అండగా నిలుస్తామన్నారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకు వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి సాధారణ ప్రజలతో పాటు వైద్యులు కూడా ఆందోళన చెందుతున్నారని, తెలుగుదేశం , జనసేన పార్టీల ప్రజాగళం మేనిఫెస్టోలో రద్దు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ ఆదినారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి డా.శబరి భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటమితో ప్రతి కుటుంబానికి మేలు-ఆలూరు కూటమి అభ్యర్థి వీరభద్ర గౌడ్



**విశాలాంధ్ర-ఆస్పరి:** కూటమి అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి మేలు జరిగే విధంగా అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి వీరభద్ర గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నగరూరు, బిణిగేరి, కారుమంచి, డి.కోటకొండ, జొహారాపురం గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ గ్రామాన టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతిలిచ్చి తిలకం దిద్దారు. ఆయా గ్రామాలలోనే ప్రధాన వీధుల గుండా తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, సిసి రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు ఏర్పాటు చేస్తానని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి, సస్యశ్యామలం కోసం వేదావతి ప్రాజెక్టును నిర్మిస్తామన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తాలూక ఇంచార్జీ వెంకప్ప, ఆస్పరి టీడీపీ ఇంచార్జీ అమరేష్ గౌడ్, టీడీపీ తాలూక నాయకులు వెంకటేష్ చౌదరి, టీడీపీ మండల కన్వీనర్ పరమారెడ్డి, మాజీ ఎంపీపీ కృష్ణయాదవ్, మాజీ చైర్మన్ నౌనేపాటి చౌదరి, మాజీ వైస్ చైర్మన్ శాలిసాహెబ్, బీసీ సంఘము నాయకులు ఉచ్చిరప్ప యాదవ్, శేక్షావలి, ఆచారి, బిజెపి తాలూకా నాయకులు దుమ్మా వెంకట రాముడు, కాషామ్మ, జనసేన కన్వీనర్ అరవింద్, ఉదయ్, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎల్లప్పుడూ పేదల పక్షమే-భూమా

**విశాలాంధ్ర-చాగలమర్రి:** తెలుగుదేశం పార్టీ ఎప్పుడు నిరు పేదల పక్షమేనని ఆళ్లగడ్డ నియోజకవర్గం టీడీపీ యువనాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మండలంలోని తిప్పనపల్లె, కలుగొట్లపల్లె గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నాయకులు ఆయనకు పూల వర్షం కురిపిస్తూ గజమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆయా గ్రామాల్లో ఇంటింటి కెళ్ళి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ రాబోవు ఎన్నికల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ ఎంపీ అభ్యర్థి శబరిల సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేసిందని మండిపడ్డారు.ప్రజల సొంత ఆస్తుల పట్టా పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో ఎందుకు అని ఆయన ప్రశ్నించారు.వైసీపీని అందలం ఎక్కిస్తే యువత భవిష్యత్తును చంపేస్తా రన్నారు.

### కలుగొట్లపల్లె మాజీ సర్పంచ్ టీడీపీలో చేరిక

మండలంలోని కలగాటపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి తన అనుచరులు సూర్యనారాయణ రెడ్డి దస్తగిరిలతోపాటు మరో పది కుటుంబాలతో కలిసి యువ నాయకుడు భూమా సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరందరికీ ఆయన కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, టిడిపి నాయకులు హరిచంద్ర రెడ్డి, జమాల్ రెడ్డి, బాబయ్య, రమణారెడ్డి, బ్రహ్మం, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎండుమిర్చి క్వింటా గరిష్ట ధర 15 వేలు

**విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు :** కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో శనివారం ఎండు మిర్చి క్వింటా గరిష్టంగా రూ.15 వేలు పలికింది. మొక్కజొన్న రూ.2,249, ఆముదము రూ.5,383, శనిగలు రూ.5,811, ఉల్లిగడ్డలు రూ.1,259, కొర్రలు రూ.4,871, మినుములు రూ.8,796, కందులు రూ.11,511, వేరుశనగలు రూ.7,069ల ప్రకారం వ్యాపారస్తులు కొనుగోలు చేశారు.

### చంద్రబాబు తోనే మహిళలకు పెద్దపీట

**విశాలాంధ్ర-నందికొట్కూరు:** చంద్రబాబు నాయుడుతోనే మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందనీ టీడీపీ నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. శనివారం నందికొట్కూరులో ఎన్నికల శంఖారావం కార్యక్రమంలో భాగంగా మారుతి నగర్ లో పార్టీ సీనియర్ నాయకులు షకీల్ అహ్మద్ ఆధ్వర్యంలో రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా మాండ్ర శివానందరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వివరించారు. ఈనెల 13 నా జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు బ్యాలెట్ నెంబర్ 2 సైకిల్ గుర్తు మీద వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, మాజీ కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, మూర్తి జావలి, పార్టీ సీనియర్ నాయకులు బండి జయరాజు, మారుతినగర్ విజ్జీ, జులంగారి నాగన్న, జమీల్, మారుతి నగర్ ఇన్చార్జి శాంతరాజు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జగనన్నతో బంగారు భవిష్యత్తుమండల కన్వీనర్

**విశాలాంధ్ర-కౌతాళం :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తోనే పేదలందరికీ బంగారు భవిష్యత్తు ఉంటుందని వైసీపీ మండల కన్వీనర్ ప్రహల్లాద చారిఅన్నారు. శనివారం ఉదయం మండల కేంద్రమైన కౌతాళం లోని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రజలకు వివరించారు. బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. వృద్ధులకు,వితంతువులకు, వికలాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆసరాగా వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి నేరుగా వారి ఇంటికే వెళ్లి పింఛన్లను అందించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బుజ్జిస్వామి, సర్పంచ్ పాల్ దినాకర్, అవతారం, రాముడు, అబ్దుల్ సమద్, రామకృష్ణ, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు మోసపు హామీలను నమ్మవద్దు

**విశాలాంధ్ర -ఉయ్యాలవాడ:** చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మోసపు హామీలను నమ్మి ఓట్లు వేస్తే మన భవిష్యత్తు అంధకారం అవుతుందని రాష్ట్ర ఐడిసి చైర్మన్ కర్రా గిరిజారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కాకరవాడ, ఒంటెద్దుపల్లె, ఇంజేడు, అల్లూరు గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారన్నారు. చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల ముందు ఇచ్చిన 600కు పైగా హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ అధికారంలోకి తెచ్చుకుంటే సంక్షేమ అభివృద్ధి కొనసాగుతుందన్నారు. ఈనెల 13వ తేదీన జరిగే పోలింగ్లో నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బ్రిజేంద్రారెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. మండల అధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ, ఆళ్లగడ్డ వైసీపీ నాయకులు సిద్ధార్థ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, పోచా రాధాకృష్ణారెడ్డి, పోచా శృతి, పోచా రాధమ్మ, దుత్తల మీనాక్షి, దుత్తల శేషశయనా రెడ్డి, హుస్సేన్ రెడ్డి, చెన్నూరు భాస్కర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.